

# బతుకమ్మ సంబురాలు

- మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి కలెక్టరేట్లలో వేడుకలు
- బతుకమ్మ ఆడిన కలెక్టర్ హైమావతి
- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, సిబ్బంది
- సిద్దిపేట మాజీ మంత్రి హరీశ్ రావు సతీమణి శ్రీనిత

2






తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, సెప్టెంబర్ 28, 2025 | సంపుటి-1 సంచిక-287 పేజీలు- 13
The Largest Readers Local Digital Daily




# బీసీల్లో జోష్

- పూర్తయిన రిజర్వేషన్ల ప్రక్రియ
- జిల్లాలో 21 మండలాలు..
- ఎంపీపీలు జడ్పీటీసీలకు ఖరారు
- 42శాతం రిజర్వేషన్ల తో బిసిలకు పెరిగిన సీట్లు
- రిజర్వేషన్లు ప్రకటించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

3

స్థానిక సంస్థల ఎన్నికల జోష్ మొదలయింది. కీలకమైన రిజర్వేషన్ ల ప్రక్రియను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పూర్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బిసి సంక్షేమ శాఖ ద్వారా జీవో నెంబర్ 9 ని జారీ చేసింది. దీని ఆధారంగా పంచాయితీ రాజ్ శాఖ మరో జీవో ను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. దీనిని బట్టి పంచాయితీ రాజ్ ఆధ్వర్యంలోఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది. ఎట్టకేలకు ఎంపిపి లు, జడ్పిటిసి ల గడువు ఏడాది పూర్తి అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక పాలన సాగించారు. ఎన్నికల అధికారి ఎన్నికల రిజర్వేషన్ల ను ప్రకటించడంతో ఆయా పార్టీల్లోని లీడర్లంతా తమ బడా నేతల చుట్టూ తిరుగుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు లీడర్లంతా ఉవ్విళ్లూరుతున్నారు.

- మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)







## వికలాంగుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

- 138 మంది వికలాంగులకు పరికరాల పంపిణీ
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

5

# సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలి



- పోటీ ప్రపంచంలో నిలబడాలంటే ఇది చాలా అవసరం
- యువతలో నైపుణ్యాలు పెంచేందుకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- సంగారెడ్డిలో ఏటీసీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి

## నారాయణఖేడ్‌లో భారీ వర్షం

పొంగిపొర్లుతున్న వాగులు వంకలు



### 40 ఎకరాల్లో పంట నష్టం

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను కలిసిన రైతులు
- భారీ వరానికి కొట్టుకుపోయిన రోడ్డు
- పరిశీలించిన ఎమ్మెల్యే

6

# బతుకమ్మ సంబురాలు

## మెదక్ కలెక్టరేట్లో...

**మెదక్ సెప్టెంబర్ 27 (సిరిన్యూస్):** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసంగా ఏర్పాట్లు చేశారు. అదనపు కలెక్టర్ నగేష్,డిఆర్ఓ భుజంగరావు,సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఇతర జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈవేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది.రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి,గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆలపించిన గేయాలు బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు,ఐకేపీ, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క





చేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ,పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం3.30 గంటల నుండి రాత్రి వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ,తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో,అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ బోనాలు పండుగల ఔన్నత్యాన్ని భావితరాలకు చాటి చెప్పాలని తెలిపారు. ఈవేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు,మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ రాహుల్ రాజ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి కలెక్టరేట్‌లో

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్):** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పట్టణాభివృద్ధి సంస్థ, మత్య శాఖ ల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, డి ఏ ఓ శివప్రసాద్, ఈ డి ఎస్సీ కార్పోరేషన్ రామాచారి, అదనపు డిఆర్డిఓ సూర్యారావు, తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఈ ఉత్సవాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మన సాంప్రదాయాన్ని భావితరాలకు తెలిపేదే బతుకమ్మ పండుగ

### తన్నీరు శ్రీనిత



**సిద్దిపేట ప్రతినిధి,సెప్టెంబర్ 27 (సిరి న్యూస్)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలిపేందుకు గొప్ప పండుగ బతుకమ్మ అని మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు సతీమణి శ్రీనిత అన్నారు. నియోజకవర్గం లోని చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగలో గ్రామ మహిళలతో కలిసి ఆనందంగా బతుకమ్మ పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపడుచులు ఆనందంగా జరుపుకునే గొప్ప పండుగని, పువ్వులను పూజించే ఈ పండుగను భావితరాలకు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రామంలోని చెరువు కట్ట వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.






## మహిళగా బతుకమ్మ పండుగలో పాల్గొనడం ఆనందంగా ఉంది

### జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్)** తోటి మహిళలతో బతుకమ్మ వేడుకలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ఎప్పుడు పని ఒత్తిడిలో ఉండే మేము ఈ విధంగా మహిళలతో కలిసి బతుకమ్మ పండుగలో పాల్గొనడం ఎంతో తృప్తినిచ్చిందన్నారు. శనివారం జిల్లా అధికార యంత్రాంగం ఐడిఓసిలో అధికారికంగా బతుకమ్మ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ తో కలిసి మహిళల ఉద్యోగినిలతో బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పువ్వులను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని,ఈ పండుగను ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో అన్ని ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులతో వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు.

# బీసీల్లో జోష్

- పూర్తయిన రిజర్వేషన్ల ప్రక్రియ
- జిల్లాలో 21 మండలాలు..
- ఎంపీపీలు జడ్పీటీసీలకు ఖరారు
- 42శాతం రిజర్వేషన్ల తో బిసిలకు పెరిగిన సీట్లు
- రిజర్వేషన్లు ప్రకటించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికల జోష్ మొదలయింది.కీలకమైన రిజర్వేషన్ ల ప్రక్రియను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పూర్తి చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బిసి సంక్షేమ శాఖ ద్వారా జీవో నెంబర్ 9 ని జారీ చేసింది.దీని ఆధారంగా పంచాయితీ రాజ్ శాఖ మరో జీవో ను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.దీనిని బట్టి పంచాయితీ రాజ్ ఆధ్వర్యంలోఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది.ఎట్టకేలకు ఎంపిపి లు, జడ్పిటిసి ల గడువు ఏడాది పూర్తి అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక పాలన సాగించారు. ఎన్నికల అధికారి ఎన్నికల రిజర్వేషన్ల ను ప్రకటించడంతో ఆయా పార్టీల్లోని లీడర్లంతా తమ బడా నేతల చుట్టూ తిరుగుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు లీడర్లంతా ఉవ్విళ్లూరుతున్నారు.

మెదక్ జిల్లా వ్యాప్తంగా 21 మండలాలు ఉండగా 21 ఎంపీపీలు, 21 జడ్పీటీసీలకు రిజర్వేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల పూర్తిచేశారు.బిసి రిజర్వేషన్ల నేపథ్యం లో బీసీలకు గత ఎన్నికలతో పోల్చితే 2 జడ్పీటీసీ స్థానాలు, 2 ఎంపీపీ స్థానాలు పెరిగాయి. 2019-2024 జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో జిల్లాలో 20 మండలాలు మాత్రమే ఉండగా పరిపాలన సౌలభ్య కోసం గతేడాది నూతనంగా మాసాయిపేట మండలాన్ని ఏర్పాటు చేయటంతో మండలాల సంఖ్యా 21కి చేరుకుంది. కాగా గతంలో జరిగిన ఎన్నికల్లో బీసీలకు 27శాతం రిజర్వేషన్‌లో భాగంగా 7 జడ్పీటీసీ, 7 ఎంపీపీ స్థానాలను బీసీలకు కెటాయించారు. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావటంతో 21 మండలాలకు గానూ 9 జడ్పీటీసీ, 9 ఎంపీపీ స్థానాలను బీసీలకు రిజర్వుడ్ చేస్తూ జాబితాను విడుదల చేశారు.




## మెదక్ జిల్లా లో ఎంపీపీ రిజర్వేషన్లు మండలాల వారీగా పరిశీలిస్తే

1)చిలిపిచెడ్ ఎస్టీ మహిళా
2) టేక్మాల్ ఎస్టీ జనరల్
3) మాసాయిపేట ఎస్సీ మహిళా
4) నార్సింగ్ ఎస్సీ జనరల్
5)అల్లాదుర్గ్ ఎస్సీ మహిళా
6) వెల్దూర్తి ఎస్సీ జనరల్
7) చేగుంట బీసీ మహిళా
8) పాపన్నపేట బీసీ జనరల్
9)మెదక్ బీసీ జనరల్
10 చిన్నశంకరంపేట బీసీ జనరల్
11) రేగోడు బీసీ జనరల్
12) హవేళిఘనాపూర్ బీసీ మహిళా
13) శివ్వంపేట బీసీ మహిళా
14)కౌడిపల్లి బీసీ మహాళా
15) నర్సాపూర్ బీసీ జనరల్
16) పెద్దశంకరంపేట మహిళా(ఆన్‌రిజర్వుడ్)
17) మనోహరాబాద్ (ఆన్‌రిజర్వుడ్)
18)నిజాంపేట మహిళా (ఆన్‌రిజర్వుడ్)
19) తూప్రాన్ ఆన్ రిజర్వుడ్
20) కొల్చారం ఆన్ రిజర్వుడ్
21) రామాయంపేట (మహిళా) ఆన్‌రిజర్వుడ్

## జడ్పీటీసీలు ఇలా...!

1)చిలిపిచెడ్ ఎస్టీ మహిళా
2) టేక్మాల్ ఎస్టీ జనరల్
3) మాసాయిపేట ఎస్సీ మహిళా
4) నార్సింగి ఎస్సీ జనరల్
5)అల్లాదుర్గ్ ఎస్సీ జనరల్
6) వెల్దూర్తి ఎస్సీ మహిళా
7) చేగుంట బీసీ మహిళా
8) పాపన్నపేట బీసీ జనరల్
9)మెదక్ బీసీ జనరల్
10 చిన్నశంకరంపేట బీసీ జనరల్
11) రేగోడు బీసీ మహిళా
12) హవేళిఘనాపూర్ బీసీ జనరల్
13) శివ్వంపేట బీసీ మహిళా
14)కౌడిపల్లి బీసీ జనరల్
15) నర్సాపూర్ బీసీ మహిళా
16) పెద్దశంకరంపేట మహిళా(ఆన్‌రిజర్వుడ్)
17) మనోహరాబాద్ మహిళా (ఆన్‌రిజర్వుడ్)
18)నిజాంపేట మహిళా (ఆన్‌రిజర్వుడ్)
19) తూప్రాన్ ఆన్ రిజర్వుడ్
20) కొల్చారం ఆన్ రిజర్వుడ్
21) రామాయంపేట ఆన్‌రిజర్వుడ్ గా

నిర్ణయిస్తూ రిజర్వేషన్ల ను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రకటించారు. రిజర్వేషన్స్ ప్రక్రియ అంతా వీడియో లో చిత్రికరించారు.

# జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

### కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ

మెదక్ ప్రతినిది, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్పిటిసి, ఎంపిపి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికల మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పీ సీ.ఈ.ఓ ఎల్లయ్య , లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మహిళా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 21 జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాల కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, జనరల్ కటగిరీలలో మహిళా రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్యన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశామన్నారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్లు, బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా బి.సి రిజర్వేషన్ కేటాయింపులు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని మొత్తం 21 జెడ్.పి.టి.సి స్థానాలకు గాను ఎస్.టిలకు 2 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 4 జెడ్.పీ.టీ.సి స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 9 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 4 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 6 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 3 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని వివరించారు. జిల్లాలోని 21 ఎం.పీ.పీ స్థానాలకు గాను ఎస్.టిలకు 2 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 4 ఎం.పీ.పీ స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 9 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 4 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 6 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 3 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు.



# సిరి ఆధ్యాత్మికం

# శ్రీ దేవి శరన్నవ రాత్రుల ప్రత్యేకం






## కాళరాత్రి

ఏకవేణీ జపాకర్ణపూరా
నగ్నా ఖరాసితా;
లంబోష్ఠీ కర్ణికాకర్ణీ
తైలాభ్యక్త శరీరిణీ।
వామ పాదోల్ల సల్లోహ
లతాకంటక భూషణా;
వర మూర్ధ్వజా కృష్ణా
కాలరాత్రిర్భయంకరీ॥

దుర్గామాత ఏడవ శక్తి 'కాళరాత్రి' అని పేర విఖ్యాతి వహించినది. ఈమె శరీర వర్ణము గాఢాంధకారము వలె నల్లనిది. తలపై కేశములు చెల్లాచెదురై యుండును. మెడలోని హారము విద్యుత్ కాంతులను విరజిమ్ముచుండును. ఈమెకు గల త్రినేత్రములు బ్రహ్మాండముల వలె గుండ్రనివి. వాటి నుండి విద్యుత్ కాంతులు ప్రసరించుచుండును. ఈమె నాసిక నుండి వెలువడు ఉచ్ఛ్వాసనిచ్ఛ్వాసలు భయంకరములైన అగ్నిజ్వాలలను వెడల గ్రక్కుచుండును. ఈమె వాహనము గార్ధభము. ఈమె తన ఒక కుడిచేత వరముద్ర ద్వారా అందరికీనీ వరములను ప్రసాదిస్తుంది. మరొక కుడి చేయి అభయ ముద్రను కలిగి ఉంటుంది. ఒక ఎడమ చేతిలో ఇనుపముండ్ల ఆయుధమును, మరొక ఎడమ చేతిలో ఖడ్గమును ధరిస్తుంది. కాళరాత్రి స్వరూపము చూచుటకు మిక్కిలి భయానకము. కాని ఈమె ఎల్లప్పుడూ శుభ ఫలములనే ప్రసాదిస్తుంది. అందువలన ఈమెను 'శుభంకరి' అని కూడా పిలిచెదరు. కావున భక్తులు ఈమెను చూసి ఏమాత్రము భయముగాని, ఆందోళనగాని పొందవలసిన అవసరము లేదు. ఈమె కూడా చతుర్భుజయే.

## ఓం శ్రీ మాత్రే నమః

## దేవి దశనామ స్తోత్రము

గంగా భవానీ గాయత్రీ;
కాళీ లక్ష్మీ సరస్వతీ।
రాజరాజేశ్వరీ బాలా;
శ్యామలా లలితా దశ॥

### 🌷 మహా చండీ స్తోత్రం 🌷

అయిభోః శత మఖ ఖండిత కుండలి
తుండితముండ గణాధిపతే;
రిపుగజగండ విదారణచండ
పరాక్రమ శౌండ మృగాధిపతే।
నిజభుజదండ నిపాతితచండ
నిపాతితముండ భటాధిపతే;
జయ జయహే! మహిషాసురమర్ధిని
రమ్యకపర్దిని శైలసుతే॥

దుర్గా నవరాత్రుల యందు ఏడవ రోజున కాళరాత్రి మాతను ఉపాసింపవలెను. ఈ దినమున సాధకుని మనస్సు సహస్రార చక్రమున స్థిరమగును. అతనికి బ్రహ్మాండము నందలి సమస్త సిద్ధులను కరతలా మనకములవును. ఈ చక్రమునందు స్థిరపడిన సాధకుని మనస్సు పూర్తిగా కాళరాత్రి స్వరూపమునందే నిమగ్నమై యుండును. ఈమె సాక్షాత్కారము వలన భక్తులకు మహా పుణ్యఫలములు లభించును. అతని సమస్త పాపములు ఎదురగు విఘ్నములును పటాపంచలు అగును. అతనికి అక్షయ పుణ్యలోక ప్రాప్తి కలుగును. కాళరాత్రి మాత దుష్టులను అంతమొందించును. శిష్టులను సదా సంరక్షించును. ఈమెను స్మరించినంత మాత్రముననే దానవులు, దైత్యులు, రాక్షసులు, భూత, ప్రేత, పిశాచములు భయముతో పారిపోవుట తథ్యము. ఈమె అనుగ్రహమున గ్రహ బాధలను తొలగిపోవును. ఈమెను ఉపాసించు వారికి అగ్ని, జల, జంతు సంబంధములైన వాటితో భయముగాని, శత్రువుల వలన భయముగాని, రాత్రుల వలన భయముగాని ఏమాత్రమును కలుగవు. ఈమె కృపచే భక్తులు సర్వదా భయ విముక్తులగుదురు.

కాళరాత్రి మాత రూపమును హృదయమునందు నిలుపుకొని ఏ మానవుడైతే నిష్ఠతో ఉపాసిస్తాడో యమ నియమాలను పాటిస్తాడో త్రికరణశుద్ధిగా సేవిస్తాడో ఆ దేవి అతనికి సర్వ శుభములను కలిగించి కాపాడే శుభంకరి. ఈమె స్మరణ ధ్యానములను పూజలను చేయుట ఇహ పర ఫల సాధకములని గ్రహింపవలెను.

దుర్గామాత ఏడవ శక్తి 'కాళరాత్రి' అని పేర విఖ్యాతి వహించినది. ఈమె శరీర వర్ణము గాఢాంధకారము వలె నల్లనిది. తలపై కేశములు చెల్లాచెదురై యుండును. మెడలోని హారము విద్యుత్ కాంతులను విరజిమ్ముచుండును. ఈమెకు గల త్రినేత్రములు బ్రహ్మాండముల వలె గుండ్రనివి. వాటి నుండి విద్యుత్ కాంతులు ప్రసరించుచుండును. ఈమె నాసిక నుండి వెలువడు ఉచ్ఛ్వాసనిచ్ఛ్వాసలు భయంకరములైన అగ్ని జ్వాలలను వెడల గ్రక్కుచుండును. ఈమె వాహనము గార్ధభము. ఈమె తన ఒక కుడిచేత వరముద్ర ద్వారా అందరికీనీ వరములను ప్రసాదిస్తుంది. మరొక కుడి చేయి అభయ ముద్రను కలిగి ఉంటుంది. ఒక ఎడమ చేతిలో ఇనుపముండ్ల ఆయుధమును, మరొక ఎడమ చేతిలో ఖడ్గమును ధరిస్తుంది. కాళరాత్రి స్వరూపము చూచుటకు మిక్కిలి భయానకము. కాని ఈమె ఎల్లప్పుడూ శుభ ఫలములనే ప్రసాదిస్తుంది. అందువలన ఈమెను 'శుభంకరి' అని కూడా పిలిచెదరు. కావున భక్తులు ఈమెను చూసి ఏమాత్రము భయముగాని, ఆందోళనగాని పొందవలసిన అవసరము లేదు. ఈమె కూడా చతుర్భుజయే.



సేకరణ మరియు విశ్లేషణ:
"సాహిత్య కళా విభూషణ్"
చౌదూరి నరసింహారావు
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు

- పోటీ ప్రపంచంలో నిలబడా లంటే ఇది చాలా అవరం
- యువతలో నైపుణ్యాలు పెంచేందుకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- సంగారెడ్డిలో ఏటీసీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి

# సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలి

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్):** రాష్ట్రంలో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ఎ. రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో హైదరాబాద్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సంగారెడ్డి ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏటిసి కేంద్రం ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా పాల్గొన్నా రు. రాష్ట్రంలోని యువకుల్లో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అన్ని జిల్లాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభిస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డి లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఎస్పీ పరితోష్ పంకజ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మన పిల్లలు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యవసరమని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక నైపుణ్యం ఉంటుందని దాన్ని గుర్తించి దిశా నిర్దేశ్యం చేస్తే భవిష్యత్తులో ఆ పిల్లలు ధైర్యంగా స్వయంకృషితో ఎదగగలరు అని మంత్రి అన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులు, యువకుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నది అన్నారు. సంగారెడ్డి ఐటిఐ సుమారు పది ఎకరాల విస్తీర్ణంలో 1963లో ప్రారంభించబడిందన్నారు. 63 సంవత్సరాల చరిత్ర కలిగిన ఐటిఐగా సంగారెడ్డి ఐటిఐ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన ఎంతోమంది బిహెచ్ఇఎల్, ఓడిఎఫ్, బీడీఎల్ లాంటి జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు పొందారన్నారు. ప్రస్తుతం ఐటిఐ తో ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని ఐటిఐ తో పాటు ,ఇతర నైపుణ్యాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ పై శిక్షణ అందిస్తే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి అన్న ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను




ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో మూడు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి, పటాన్చెరు, హత్నూర ఐటిఐ లలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఏటిసి కేంద్రం ఏర్పాటుకు సుమారు 40 కోట్ల రూపాయలను అధునాతన పరికరాలకు కొనుగోలు కోసం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహాయకారంతో ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా సాంకేతిక రంగంలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలన్నట్లు తెలిపారు రాబోయే రోజుల్లో ఈ కేంద్రాలు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను నేర్పి




పోటీ ప్రపంచంలో విజయవంతంగా ఉపాధి పొందేందుకు సహాయపడతాయి అన్నారు. కేవలం అబ్బాయిలకే కాకుండా అమ్మాయిలకు కూడా స్ఫూర్తి స్ఫూర్తి పొందాలని అన్నారు.

### కొత్త టెక్నాలజీలను నేర్చుకొని స్వయం కృషితో ధైర్యంగా ముందుకు వెళ్ళాలి
### –జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

విద్యార్థులు ఈ సెంటర్ ద్వారా కొత్త టెక్నాలజీ




లను నేర్చుకొని భవిష్యత్తులో స్వయంకృషితో ధైర్యంగా ముందుకు వెళ్తారన్న విశ్వాసాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య వ్యక్తం చేశారు. ట్రైనింగ్ కేంద్రంలో ఫ్యూచర్ జాబ్స్‌కు కావాల్సిన కొత్త టెక్నాలజీలు, స్కిల్స్ పై శిక్షణ అందిస్తున్నారు. గతంలో అడ్మిషన్ల లో సీట్లు నింపడం కష్టమయ్యేది, ఈసారి 172 సీట్లు ఓపెన్ చేసినందున 380 మంది కొత్త అడ్మిషన్స్ పూర్తి అయ్యాయి.ఇప్పుడు ఏటీసీలో శిక్షణ పొందుతున్న ప్రతి విద్యార్థికి భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. విద్యార్థులు కళాశాలకు 100శాతం హాజరు కావడానికి కృషి చేయాలని, విద్యార్థులు తమ సందేహాలను ఉపాధ్యాయుల నుండి స్పష్టంగా తెలుసుకుని, సహజంగా ఆచరించాలని సూచించారు. మన జిల్లాలో 4 వేలకుకి పైగా ఇండస్ట్రీస్ ఉన్నందున, ఈ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులు ఆ ఇండస్ట్రీస్‌లో ప్లేస్‌మెంట్స్ పొందే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

### రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలకు కట్టుబడి ఉంటుంది
### –టీజీఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను అమలుచేస్తుందని తెలిపారు . ప్రభుత్వం వచ్చిన తర్వాత 35 వేల ఉద్యోగాలు కల్పించడం గర్వకారణమని ఆమె తెలిపారు. రాష్ట్రంలో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం గర్వించదగ్గ విషయం అని చెప్పారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, జహీరాబాద్ నిమ్స్‌లో స్థానికులకు ప్రత్యేక అవకాశం కల్పించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని టీజీఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, అదనపు లేబర్ కమిషనర్ గంగాధర్, ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డిలు పాల్గొన్నారు.

# వికలాంగుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

- **138 మంది వికలాంగులకు పరికరాల పంపిణీ**
- **రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** వికలాంగుల సంక్షేమంపై తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని ఐటిఐ ప్రాంగణంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 138 మంది వికలాంగులకు పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్యలు ముఖ్య అతిథులు హాజరై పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 16 మంది వికలాంగులకు బ్యాటరీతో నడిచే సైకిళ్లు 36 మంది వికలాంగులకు ట్రై సైకిల్ లు, 35 మంది వికలాంగులకు వీల్ చైర్లు, 15 మంది వికలాంగులకు మీడియం సైజ్ కుర్చీలు, 15 మందికి లార్జ్ సైజ్ కుర్చీలు, 11 మంది వినికిడి లోపం ఉన్నవారికి హియరింగ్ బర్డ్స్, పదిమంది అందులకు బ్లైండ్ వాకింగ్ స్టిక్ లో పంపిణీ చేశారు. వికలాంగులు తమ అవిటితనాన్ని చూసి ఆందోళన చెట్నవద్దని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో రాణించాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలితకుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







# నారాయణఖేడ్‌లో భారీ వర్షం

## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

**నారాయణఖేడ్ సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణ శివారులోని మన్సుల్ పూర్ వాగు, ఖేడ్, మండల్ సత్తెగామా వాగు, మనూరు మండలం మైకోడ్ వాగు ఉధృతంగా పొంగిపొర్లుతున్నాయి. దీంతో నారాయణఖేడ్, కంగ్టి, పిట్లం రహదారిపై సుమారు నాలుగు గంటల నుండి వాహనదారులు వాగు వద్దే వేచి ఉన్నారు. ఇంతకంతకు ఉధృతి మరింత పొంగిపొర్లుతుండడంతో వారి వారి స్వస్థలాలకు వెళ్లేందుకు చీకట్లోనే అక్కడే వేచి చూస్తున్నారు. మహిళలు చంటి పిల్లలతో చీకటి కావడంతో రాకపోకలు నిలిచిపోయి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి తోడు, శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి భారీ వర్షం కురవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. కొంతమంది ప్రయాణికులు వాగు ఉధృతిగా ప్రవహిస్తోందని పోలీసులు ఎంత వరించిన వినకుండా అలాగే వెళ్లడంతో వారిపై చూస్తున్న జనాలు మండిపడ్డారు.



# 40 ఎకరాల్లో పంట నష్టం

### వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు.. పరిశీలించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామ శివారులో భారీ వరద ఉద్రిక్తతకు రహదారి కొట్టుకుపోయింది. సదాశివపేట, టేకులపల్లి, అనంతసాగర్ మోమిన్ పేట్ వైపు రాకపోకలు నిలిచాయి. విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సైదాపూర్ శివారులోని రహదారి స్థానిక నాయకులతో కలసి ప్రస్తుత పరిస్థిని పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన కొట్టుకుపోయిన రోడ్డు మరమ్మతులు చేయాలని, కొండాపూర్ ఎంఆర్ఓ అశోక్ కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దేశించారు. సైదాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. వాతావరణ శాఖ తీవ్ర వర్షాలు ఉంటాయని హెచ్చరించిన ప్రభుత్వం అప్రమత్తంగా లేదు. ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించాలని తెలిపారు. నిర్లక్ష్యం చేయకుండా, సైదాపూర్ గ్రామ శివారులో కొట్టుకుపోయిన రోడ్డును ప్రజలను ఇబ్బందులు లేకుండా వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలి.

### ఎమ్మెల్యే ను కలసిన రైతులు

సైదాపూర్ గ్రామ శివారులోని రోడ్డు కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల ఉన్న 40 ఎకరాలు వరి, పత్తి పంటలు నష్టపోయాయని ఎమ్మెల్యే దృష్టికీ తీసుకొచ్చారు. భారీ వర్షాలతో 40 ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని ప్రభుత్వానికి హితవు పలికారు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. పంట నష్టపోయిన రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారికి ధైర్యాన్ని చెప్పారు.



## కొల్చారం జడ్పిటిసి టికెట్ రేసులో..



**కొల్చారం సెప్టెంబర్ 27 ( సిరి న్యూస్)** మెదక్ జిల్లా జడ్పీ చైర్మన్ ఓసి జనరల్ కేటాయించడంతో పోటీ చేసేందుకు బడా నాయకులతో పాటు మండలానికి చెందిన ముఖ్య నాయకులు పోటీ చేసేందుకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు అధికార కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి దాంతోపాటు అదే పార్టీకి చెందిన ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ జడ్పిటిసి టికెట్ కోసం ఆశిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం తెలంగాణ రాష్ట్ర సమితి నుండి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పనిచేసిన మాజీ జెడ్పిటిసి కరుణ మల్లారెడ్డి కుమారుడు యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి మండల కేంద్రం కొల్చారం గ్రామానికి చెందిన ముత్యం ప్రవీణ్ కుమార్ పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం ఎవరికివారు పార్టీలు అవకాశం ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం భారతీయ జనతా పార్టీ నుండి నుండి రఘువీరారెడ్డి కూడా పోటీ చేసేందుకు జడ్పిటిసి కి పోటీ చేసేందుకు సిద్ధం అని ఆ పార్టీ వర్గాలు తెలిపారు కొల్చారం మండలం ఓసి జనరల్ రావడంతో ఎక్కువ పోటీ నెలకొంది.









# కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



**• జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారులని, స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, ఆయనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. శనివారం సంగారెడ్డి జడ్పీ సమావేశమందిరంలో ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు దానం చేసిన త్యాగశీలి అని చెప్పారు. ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్య మకారుల సేవలను గుర్తించి అనేక కార్య క్రమాలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిషత్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని సంగారెడ్డి ఎఫ్ఆర్ఎస్ వద్దగల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమంలో, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన మూడు దశల ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు ప్రజా సేవ తపనతో కొనసాగుతూ సమాజంలోని పౌరుల హక్కులను రక్షించడానికి న్యాయవిద్యను లోతుగా అభ్యసించిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ప్రభు గౌడ్, బి.సి. రాష్ట్ర కన్వీనర్ ,సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కొప్పెరి వెంకట హరి హర కిషన్, గౌరవ అధ్యక్షులు గొంట్యాల పందరి, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క రాఘవులు, ప్రధాన కార్యదర్శి తాటికొండ అశోక్, కోశాధికారి పోల పుండరీకం, ముఖ్య సలహాదారు యాగ్ని మురళి, కార్యదర్శి సోమ రమేష్, ప్రభు గౌడ్, బి.సి. రాష్ట్ర కన్వీనర్ ,పి. మల్లికార్జున్ పాటిల్, బి.సి. సంఘము జిల్లా అధ్యక్షు గోరుగంటి రమేష్ కుమార్, సంగారెడ్డి జిల్ల బి.సి. సంఘము యవత అధ్యక్షుడు,యస్. రాజేశ్వర్, సంగారెడ్డి జిల్ల బి.సి. సంఘము ప్రదాన కార్యదర్శి, కూన వెణు, యువజన సంఘాల అధ్యక్షుడు, ప్రభు గౌడ్, వివి ద పద్మశాలి సంఘము నాయకులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గంజి మంజులత, మహిళా ఉపాధ్యక్షురాలు సుదం నిర్మల, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు గజేంద్రుల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కలివేముల సత్యానారాయణ, పట్టణ కోశాధికారి ఇమ్మడి శ్రీనివాస్, పద్మసాలి సంఘము టౌన్ ప్రసిడెంట్ తాటి భగవన్ దాసి, వర్కింగ్ ప్రసిడెంట్, డాక్టర్ మార్కండేయ, జిల్లా జనరల్ సెక్రేటరి, యం. విశ్వనాధము, జిల్లా ట్రెజరర్ యన్.ప్రభాకర్, రాష్ట్ర యుత్ ప్రసిడెంట్ రాజు గందమల్ల, టౌన్ యూత్ ప్రసిడెంచ్ శ్రీరామ్ వెంకట్, టౌన్ యుత్ జనరల్ సెక్రటరీ, డి.నాగరాజు పద్మశాలి తరపు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ బోధి వృక్షంకొండా లక్ష్మణ్ బాపూజీ

**• ప్రముఖ కవి, రచయిత దప్పోల్ల రమేష్**



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ యోధుడు తెలంగాణ బాపూజీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గల ఆయన విగ్రహానికి వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాకవి కాళోజి సాహిత్య వేదిక వ్యవస్థాపకులు ప్రముఖ కవి, రచయిత దప్పోల్ల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ బాపూజీగా తెలంగాణ చరిత్రలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడు అని అన్నారు. మూడు తరాల తెలంగాణ ఉద్యమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యక్ష ఉద్యమ సాక్షి అని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమానికి బోధివృక్షమై నీడ నిచ్చిన త్యాగశీలి, మహానేత అని కొనియాడారు. తన ఇల్లును ఉద్యమ క్షేత్రంగా మలిచిన తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రతి ఘట్టంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర విస్మరించలేనిదని గుర్తు చేసుకున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రలో తొలిసారి మంత్రి పదవికి రాజీనామా చేసిన ఉద్యమ శిఖరం అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమం కోసం పదవుల్ని, ఆస్తుల్ని సైతం తృణప్రాయంగా వదులుకున్న ఆదర్శప్రాయుడని కొనియాడారు. గాంధీయ వాదిగా ఆయన ఆదర్శాలకి అనుగుణంగా బ్రతికిన మహనీయుడని అన్నారు. తుది శ్వాస వరకు పిడికిలి బిగించి ఉద్యమించిన ఉద్యమ నేతగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.వేణుగోపాల్, ప్రముఖ కవిగాయకోపాధ్యాయులు సొన్నాయిల బాలరాజ్, సి.సాయిలు, డి.నాగరాజు, రాంచందర్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** జిల్లా కేంద్ర గ్రంథాలయం సంగారెడ్డిలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జి.అంజయ్య, కార్యదర్శి సి.వసుంధర అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నిజాం నిరంకుశ పాలన, తెలంగాణ ఉద్యమములో ప్రముఖ పాత్ర ఉంది. స్వాతంత్ర్యోద్యమంలో, చురుకుగా పాల్గొన్నాడు. ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత కూడా శాసనసభ్యుడిగా ఎన్నికైయ్యారు. మంత్రిగా కొనసాగినాడు నిఖార్సయిన తెలంగాణ వాది తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త, తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్నాడు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడు. జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది ఆర్.శ్రీనివాస్, ప్రశాంత్ కుమార్, శోబా రాణి, వరలక్ష్మీ, నాగరాజు, పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ




**సదాశివపేట. సెప్టెంబర్ 27 (సిరి న్యూస్):** ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ జయంతిని పురస్కరించుకొని సదాశివపేట పద్మశాలి సేవా సమాజం , చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించారు. తెలంగాణ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించారు. 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమానికి కూడా అండగా నిలిచారు. తెలంగాణ పీపుల్స్ పార్టీ స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం జలదృశ్యం లోనే పురుడు పోసుకుంది. తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారు. 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్లో తెలంగాణ కోసం దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్, టిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్, పద్మశాలి సేవా సమాజం అధ్యక్షులు మేకల జనార్ధన్, మాజీ అధ్యక్షులు అంబటి విశ్వ నాథం, మేనేజర్ చిల్వరి వెంకటేశం, అన్ని కులదైవాల అధ్యక్షులు అడ్డగట్ల మనోహర్, గుజ్జరి ఆంజనేయులు, చిలువరి రవికుమార్, గోనె శంకర్, మునిపల్లి రామకృష్ణ, రమేష్, కోట రవీందర్, గడిల గణేశం, పద్మ దుర్గయ్య, గంజి వెంకటేశం, చింత చంద్రశేఖర్, పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



- **అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఏకరూప చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, స్థానిక శాసనసభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ. బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ప్రాధాన్యతను తెలియజేస్తూ వారి ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీల సేవలు ప్రశంసనీయమని అన్నారు. అంగన్వాడి శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 170 అంగన్వాడి సెంటర్లలో విధులు నిర్వర్తిస్తున్న 170 మంది టీచర్లు, 170 మంది ఆయాలకు రెండు జతల చొప్పున చీరలను బతుకమ్మ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.. పోషకాహార లోపంతో ఎదుగుదల లేని పిల్లల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని, తక్కువ బరువుతో పుట్టే పిల్లలు, బలహీనంగా ఉంటే గర్భిణీలు, మాత శిశు మరణాల సంఖ్య తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని తెలిపారు. అక్టోబర్ 10 వరకు జరగనున్న పోషకాహార వారోత్సవాలలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, కిషోర బాలికలకు పోషకాహార ప్రాధాన్యతను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐసిడిఎస్ సిడిపిఓ జయరాం నాయక్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



## ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** స్థానిక టి పి టి ఎఫ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా నూతన కార్యవర్గాన్ని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు అనసూయ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మొత్తంగా 7 మందితో కమిటీ వేయడం జరిగింది. జిల్లా కన్వీనర్ గా డీన జానెట్ సంగారెడ్డి ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కో కన్వీనర్ గా రాణి, పటాన్చెరు జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్నేహ, సంగారెడ్డి సింధు, నారాయణఖేడ్ పావని, జహీరాబాద్, సుజాత ఆందోల్, శోభ సంగారెడ్డి, మొత్తంగా ఏడు మందితో పి ఓ డబ్ల్యు సంగారెడ్డి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జిల్లా కన్వీనర్ డీన్ జానెట్ మాట్లాడుతూ జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుతామని మహిళలకు అండగా పిఓడబ్ల్యూ ఉంటుందని జిల్లాలో పిఓడబ్లు ప్రతిష్ట చేయడానికి నా వంతు కృషి చేస్తానని మహిళలకు అండగా ఉంటానని అన్నారు.

## వ్యవసాయ పొలం బావిలో పడి యువకుడు మృతి



**జహీరాబాద్. సెప్టెంబర్. 27 (సిరి న్యూస్) :** చాకలి ప్రవీణ్ కుమార్ తండ్రి చాకలి తుకారం, వయసు 29 సంవత్సరాలు, వృత్తి ప్రైవేట్ జాబ్, నివాసం రాయిపల్లి (D) గారు దసరా పండుగ సందర్భంగా ఇంట్లో ఘటిల్లు కూర్చోబెట్టుటకై మామిడి కొమ్మలు తీసుకురావడం కొరకు ఉదయం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతని కోసం వెతుకుతుండగా రాయిపల్లి గ్రామ శివారులో నీ ఆవుటి రుక్మన్న వ్యవసాయ పొలంలో గల బావిలో చాకలి ప్రవీణ్ యొక్క శవం లభించింది. మామిడి కొమ్మలు తెంపుకొని వస్తూ మార్గమధ్యంలో కాళ్లు చేతులు కడుగుటకై బావిలో దిగుతుండగా ప్రమాదవశాత్తు నీళ్లలో పడి, ఈత రాక చనిపోయడా లేదా ఎవరి ప్రమేయంవల్ల అయినా ఆత్మహత్య చేసుకున్నాడా అన్న విషయమై అతని తండ్రి చాకలి తుకారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరుగుతుంది.

## బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ సేవలు



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** పూర్తి స్వదేశీ సాంకేతికత పరిజ్ఞానంతో రూపొందించిన బిఎస్ఎన్ఎల్ 4జీ సేవలు దేశంలో వినియోగదారులకు 27 సెప్టెంబర్ 2025 నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఆత్మ నిబ్బరం భారత్ లో భాగంగా టిసిఎస్ సహకారంతో రూపొందించిన బిఎస్ఎన్ఎల్ 4జీ సేవలను ప్రధాని నరేంద్ర మోడీ శనివారం అధికారికంగా జుర్సుగూడ ఒరిస్సా నుండి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రత్యక్ష ప్రసారాన్ని సంగారెడ్డి ప్రజలు, జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మీద జిల్లా స్వదేశీ 4జీ టెక్నాలజీ రూపొందించిన 20054 మొబైల్ టవర్స్ ఉమ్మడి మహేందర్ జిల్లాలోని 28 మొబైల్ టవర్స్ ఆయా జిల్లాలోని వినియోగదారులకు అందుబాటులోకి వచ్చాయి. ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ మెదక్ బిజినెస్ ఏరియా డిఆర్ రాజేశ్వరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిజిఎం డిఆర్ రాజేశ్వరి, డీజీఎం జి కృష్ణసాయి తో సహ బీఎస్ఎన్ఎల్ అధికారులు, ఉద్యోగులు, టిసిఎస్ ఇంజనీర్ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఎస్ అవకతవకలపై చర్యలకు డిమాండ్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** ఐఎంఎస్ ఫ్యామిలీ వెల్ఫేర్ జేడీ, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు కలసి చేసిన అవకతవకల పై తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ - ఈఎస్ఐ వారు అభ్యర్థించిన విషయాన్ని తెలంగాణ బిసి సంక్షేమ సమితి, రాష్ట్ర అధ్యక్షుడు, పెరుమాండ్ల కిషోర్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల కిషోర్ సంగారెడ్డి ఐబి ప్రాంగణంలో బీసీ జన సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్న క్రమంలో మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ - ఈఎస్ఐ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీలు కలసి 08 ఆగస్టు 2025 నాడు ప్రిన్సిపాల్ సెక్రటరీ మినిస్టర్ అఫ్ లేబర్, ఎంప్లాయ్మెంట్, ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్, తెలంగాణ ప్రభుత్వం వారికి అభ్యర్థన పత్రం అందజేసిన విషయం తెలియజేశారు. ఐఎంఎస్ విభాగంలో తీవ్రమైన అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. ఉద్యోగ సంఘాలు, వైద్యులు, కార్మిక సంఘాల ఆరోపణల ప్రకారం (జేడీ, ఫ్యామిలీ వెల్ఫేర్) తో పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇద్దరూ కలసి నిధుల దుర్వినియోగం, పదోన్నతులు, బదిలీలలో లోపాలు, ఆర్టిఐ దరఖాస్తులను నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలకు పాల్పడ్డ ఆరోపణలను వారు గుర్తు చేశారు. ప్రభుత్వం జి.ఓ.నెం.379 (06 ఆగస్టు 2019) ప్రకారం రాష్ట్రంలోని ఐఎంఎస్ సంస్థల కొనుగోలు, సరఫరాలు, చెల్లింపులు, ధన్వంతరి పథకం, బయోమెట్రిక్ హాజరు పర్యవేక్షణ కోసం నియమించిన నోడల్ అధికారులను కూడా ఐఎంఎస్ ఫ్యామిలీ వెల్ఫేర్ జేడీ మార్చి 2025లో బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఏకపక్షంగా తొలగించినట్లు వచ్చిన ఆరోపణల పై తగిన చర్యలు తీసుకుంటారని వారు ఆశించారు. దీని వలన ఆసుపత్రులు, డిస్పెన్సరీల పనితీరు దెబ్బతిన్నదని, లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగాయని యూనియన్లు ఆరోపిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని, ఇద్దరు అధికారులను పదవులనుండి తప్పించి, తగు విచారణ జరపాలని సంఘాలు డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తావించిన ఈ అవకతవకలపై తాను సైతం సంబంధిత కార్మిక శాఖ మంత్రి, వివేక్ వెంకటస్వామి కు తేదీ 23 సెప్టెంబరు 2025 నాడు పిర్యాదు చేసానని తెలియజేస్తూ, బాధితులకు న్యాయం జరగాలని ఆశాభావం వ్యక్తం చేసారు. బాధితులకు న్యాయం జరగని సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చెపటుతామని తెలంగాణ బిసి సంక్షేమ సమితి, రాష్ట్ర అధ్యక్షుడు, పెరుమాండ్ల కిషోర్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

## ప్రతిష్టాత్మక గ్రూప్-1 సేవల్లో జహీరాబాద్ యువతి ఎంపిక



**జహీరాబాద్. సెప్టెంబర్. 27. (సిరి. న్యూస్) :** డీ.ఏ. క్రిస్టినా ఇవాంజిలీన్, శ్రీ డీ. ఆనంద్ గారు, శ్రీమతి సుగుణ గారి కుమార్తె, మరియు శ్రీ ఎలూరి కిరణ్ కుమార్ గారి భార్య, ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1 సేవల్లో డిప్యూటీ కలెక్టర్ హోదాకు ఎంపికయ్యారు. ఆమె స్వస్థలం సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ మండలంలోని అల్లిపూర్ గ్రామం వెంకటేశ్వర కాలనీ. ఈ విజయంపై ఆమె మాట్లాడుతూ - “నా విజయాన్ని నా కుటుంబానికి అంకితం చేస్తున్నాను. వారి నిరంతర సహకారం, ప్రోత్సాహం లేకుండా ఈ స్థాయికి చేరుకోలేకపోయేదాన్ని” అని తెలిపారు. ఆమె విజయంతో ఆమె కుటుంబానికి మాత్రమే కాకుండా, జహీరాబాద్ మరియు సంగారెడ్డి జిల్లా ప్రజలకు కూడా గర్వకారణంగా నిలిచారు.

## బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

- **ఏఐటీయూసీ డిమాండ్**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** గ్రామపంచాయతీ, మున్సిపల్, మిషన్ భగీరథ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే కార్మికులకు వెంటనే బకాయి వేతనాలు ఇవ్వాలి. వచ్చే నెల అక్టోబర్ 2న దసరా పండుగ ఉన్నందువలన కార్మికులు వారి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంవత్సరంలో దసరా, దీపావళి అనేటివి రెండు పెద్ద పండుగలు ఇలాంటి సమయంలో కార్మికులకు 4 నెలల నుండి వారికి వేతనలు లేక దసరా పండుగకు వారు వారి పిల్లలకు ఎలాంటి కొత్త బట్టలు కానీ దసరా పండుగ ఏర్పాట్లు చేసుకోలేని పరిస్థితిలో కార్మికులు ఉన్నారు. కార్మికులు చేసే పనిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల యొక్క బకాయి వేతనాలు చెల్లించాలి. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు.

## హత్నూరలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం



- హత్నూరలోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సదుపాయాలు
- విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు అవకాశం
- ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి హామీ

**హత్నూర, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలో శనివారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన ఏ టి ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను నియోజకవర్గ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్థానిక విద్యార్థులు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లి అప్రెంటిస్ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. హత్నూరలోనే ఇప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సదుపాయాలు సిద్ధమయ్యాయని, ఇక్కడే అప్రెంటిస్ విద్యార్థులు తమ కోర్సులను పూర్తి చేసుకునే వీలుందని అన్నారు. ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడ చదువుకోడానికి వచ్చే విద్యార్థులు పెద్ద ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించి, విద్యార్థుల సౌకర్యార్థం హాస్టల్ వసతి కల్పించే విధంగా, ప్రస్తుతం టాయిలెట్స్ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాను. త్వరలోనే హాస్టల్ నిర్మాణానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. అదనంగా, ఈ సెంటర్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనుకునే విద్యార్థులకు హత్నూరలోనే ఈ అవకాశాన్ని కల్పించడం ఒక గొప్ప ముందడుగని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, దేవేందర్ రెడ్డి, పండుగా రవి, ఆశయ్య, మాయిని శ్రీకాంత్, వీరేందర్, ఇబ్రహీం అలీ, అజ్మత్ అలీ, శేఖర్ గౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇష్టంతో కష్టపడి చదవండి

- ఉజ్వల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్




**సదాశివపేట. సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు చదువుతోనే సంస్కారమని ఉజ్వల కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఫ్రెషర్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోనే విలువలు పెరుగుతాయనీ కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించాలన్నారు. సమాజంలో సెల్ఫోన్ భూతానికి అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని వృధా చేసుకుంటున్నారని. సెల్ఫోన్ అవసరం ఉన్నప్పుడే వాడాలని చాటింగులు ఇంస్టాగ్రాములు సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అదే విధంగా విద్యార్థులు చెడు వ్యసనాలైన గుట్కా సిగరెట్,మద్యపానం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దు అన్నారు. అదేవిధంగా విద్యార్థుల పైన ర్యాగింగ్ చేయొద్దన్నారు. తమ విలువైన కాలాన్ని చదువుపై దృష్టి పెట్టి కష్టపడి చదివినట్లయితే మీ తల్లిదండ్రులు చదువులు నేర్పిన కళాశాల అధ్యాపకులకు గుర్తింపు వస్తుందన్నారు. ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించే దిశగా లక్ష్యాన్ని పెట్టుకోవాలన్నారు. చదువుతోనే మీ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు అతిథుల చేతుల మీదగా మెమొంటోతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. పార్టీలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు. డీజే ఆటపాటల ద్వారా పార్టీని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి ,డైరెక్టర్స్ రఘు వర్ధన్ రెడ్డి, అధ్యాపకులు సునీత, ప్రియాంక,వరలక్ష్మి,జీవిత, స్వాతి,లావణ్య, గంగయ్య, నరేష్,సమీర్,నవాబ్, సంగమేశ్వర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- కొండపాక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సిద్దిపేట ప్రతినిధి,సెప్టెంబర్ 27 (సిరి న్యూస్)** ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు. కొండపాక మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి "స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా పిఎచ్ సి లో చేస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండలంలోనీ 85 మందికి పైగా మహిళలకు వైద్యం అందించామని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. ప్రత్యేకమైన వైద్య నిపుణులచే జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, ఆప్తాల లిస్ట్, దంత వైద్యులు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధుల, మానసిక వైద్య నిపుణులు ద్వారా పద్నాలుగు రకాల ఆరోగ్య సేవలు అందిస్తారనీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రతి ఒక్క మహిళ తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. అలాగే ఆయా గ్రామాల ఏఎన్ఎం, ఆశాలు మీ గ్రామంలో మహిళలను కార్యక్రమానికి వచ్చేలా ప్రోత్సహించాల ని తెలిపారు. జిల్లా మొత్తం పిఎచ్సిలలో అక్టోబర్ రెండు వరకు నిర్వహించే కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మీ ఆరోగ్యాన్ని బాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## 101 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్):** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్, ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 2025-27 మద్యం పాలసీకి సంబంధించి సంగారెడ్డి జిల్లాలో మొత్తం 101 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి యస్.నవీన్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి స్టేషన్ పరిధిలో 24, పటన్చెరు 35, జహీరాబాద్ 16, నారాయణఖేడ్ 13, అందోల్ 13, మొత్తం 101 మద్యం దుకాణాలలో రెండు ఎస్.టి., 13 ఎస్.సి., 9 గౌడ కులస్తులకు రిజర్వేషన్ కల్పించబడిందని ఆయన వివరించారు.ఈ కేటాయింపులను జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రా తీయడం ద్వారాకేటాయించడమైని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు జరుగుతుంది. ఆసక్తిగల అభ్యర్థులు సంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం లేదా నాంపల్లి లోని కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో పని దినములలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఈ దరఖాస్తులకు అక్టోబర్ 23న ఉదయం 11 గంటలకు పోతిరెడ్డిపల్లి లోని జె.ఎన్.ఆర్. గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా కార్యక్రమం నిర్వహించబడనుంది. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయదలచిన దరఖాస్తుదారులు రూ.3 లక్షల డిమాండ్ డ్రాఫ్ట్ ను DISTRICT PROHIBITION & EXCISE OFFICER, SANGAREDDY పేరుమీద సమర్పించాల్సి ఉంటుంది. మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్, పాన్ కార్డు ప్రతులు తప్పనిసరిగా జతచేయాలి. రిజర్వేషన్ కేటగిరీకి దరఖాస్తు చేసే వారు ప్రభుత్వంచే జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం లేదా స్వీయ ధృవీకరణ పత్రం సమర్పించాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి యస్. నవీన్ చంద్ర తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా అధికారి 8712658904, జిల్లా సహాయ అధికారి 8712658907, సంగారెడ్డి సి ఐ 8712658912, పటన్చెరు, సీ ఐ 8712658913, జహీరాబాద్ సి ఐ8712658914, నారాయణఖేడ్ సి ఐ 8712658915, అందోల్ సి ఐ 8712658916, స్టేషన్‌ల సీఐల ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

**సదాశివపేట. సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి 60 వేల రూపాయల చెక్కును లబ్ధిదారుడు దొడ్ల నాగేష్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యానారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా ఉంటుందని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన సీఎం సహాయనిధి లబ్ధిదారులకు ప్రతి ఒక్క పేదింటికి అందేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గుండు రవి, పట్లూరి నాగరాజ్ గౌడ్, రాయపాడు రమేష్, జి టి ఆర్ డెవలపర్స్ గారెల తుల్జారాం, గ్రాడ్యుయేట్ అధ్యక్షుడు దొడ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## మత్తు పదార్థం పట్టివేత



**సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్)** నిషేధిత ఆల్ఫాజోలంను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. జిల్లాలోని గజ్వేల్ పట్టణంలో కల్లులో నిషేధిత ఆల్ఫాజోలం కలుపుతున్నారన్న పక్కా సమాచారంతో సిద్దిపేట టాస్క్ ఫోర్స్,గజ్వేల్ పోలీసులు సమిష్టిగా దుకాణంపై దాడి చేశారు. సుమారు రూ. ఎనభై నాలుగు వేల విలువగల మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సిఐ ముత్యంరాజు తెలిపారు.

# ప్రతి వ్యక్తి ప్రణాళికతో ముందుకు సాగాలి

- మారుతున్న కాలంతో సాంకేతిక నైపుణ్యం అలవర్చుకోవాలి
- జిల్లా కలెక్టర్ హైమావతి






**సిద్దిపేట ప్రతినిధి,సెప్టెంబర్ 27 (సిరి న్యూస్)** ప్రతి వ్యక్తి ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. జిల్లాలోని కుకునూరుపల్లి మండల కేంద్ర ప్రభుత్వ ఐటిఐలో అధునాతన సాంకేతిక కేంద్ర ఏటీసీ ప్రారంభోత్సవ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా హైదరాబాద్ లోని మల్లేపల్లి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మొత్తం 65 అధునాతన సాంకేతిక కేంద్రాలను మంత్రులతో కలిసి వర్చువల్ గా ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను బహిర్గతం చేసి, వారికి ఉపాధి అవకాశాలు అందించడం కోసం అధునాతన సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఐటిఐ లలో కొత్త కొత్త కోర్సులు చేర్చి శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు ఉపాధి అందించేలా రూపొందించడం జరిగిందని, ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు. ఈ శిక్షణతో తక్షిణ ఉపాదితో పాటు, పై చదువులు సైతం చేసుకోవచ్చనీ విద్యార్థులకు సూచించారు. అనంతరం చెక్కపై మిషన్ ద్వారా బొమ్మలు చేసే విధానాన్ని పరిశీలించి చెక్కతో విద్యార్థులు చేసిన పలు పరికరాల ను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ రమణ, టిజిఐఐసి, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



**మెదక్ సెప్టెంబర్ 27 (సిరిన్యూస్) :** నిజాం నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలు,స్వాతంత్ర ఉద్యమ పోరాటంతో పాటు తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి కొనియాడారు.శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు,నాయకులు,పద్మశాలి సంఘం నాయకులతో కలిసి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. కొండ లక్ష్మణ్ బాపూజీ లాంటి నాయకులు చాలా అరుదుగా ఉంటారని, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన ఆయన నిజమైన త్యాగధనుడని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అనుసరించిన మార్గం ఈ తరం నాయకులకు మార్గదర్శకమని అన్నారు.బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన బాపూజీ చూపిన దారిలోనే ముందుకు సాగుదామని అని తెలిపారు.దేశ స్వాతంత్రం కోసం నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొప్ప పోరాటం చేశారన్నారు.మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని ఆయన ఆశయాలను కొనసాగిద్దామన్నారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మేకల జయరాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు భీమరి కిషోర్, ఆర్కే శ్రీనివాస్, వంజరి జయరాజ్,నాయకులు లింగారెడ్డి, ప్రభురెడ్డి, కేవల్ జగదీష్, చింతల నర్సింలు, తుమ్మ. లక్ష్మీనారాయణ, మెడిశెట్టి శంకర్, రాజు, సాయిలు, మధు, గౌస్ ఖురేషి, బట్టి. ఉదయ్, రుక్మాచారి, అమీర్, రంజిత్ నాయక్, తరుణ్ నాయక్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





**పెద్ద శంకరంపేట సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశ యాలను కొనసాగిస్తామని పెద్ద శంకరంపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు అన్నారు. శనివారం పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పద్మశాలి భవన్లో ఘనంగా నిర్వహించారు. కనకరాజు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాల ని సమాజంలో అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న మహోన్నత వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. తొలి దశ మలిదశ తెలంగాణ పోరాటంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ నాయకత్వ లక్షణాలు ఆయన పాటించిన నైతిక విలువలు చరిత్రలో చెరుపలేనివని నిజాం వ్యతిరేక చేనేత సహకార ఉద్యమం తెలంగాణ రైతాంగ పోరాట ఉద్యమాలు చేసిన బహుముఖ పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు . పద్మశాలి సభ్యులు. జంగం రాములు. అనిల్ డాక్టర్. శ్రీనివాస్.. సుధీర్.. లింగమేష్.. రవి. సుదర్శనం.. తదితరులు పాల్గొన్నారు

# నేటి తరం నేతలకు కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిదాయకం



**మెదక్ ప్రతినిధి, సెప్టెంబర్ 27(సిరి న్యూస్):** నేటి తరం నేతలకు కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిదాయకమని,చరిత్రలో చె ప్పిన మాట ప్రకారం ఆచరించి చూపిన మహానేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ కొనియాడారు.బాపూజీ సేవలు ఎనలేనివని వారి మా టలు,చేతలు నేటి తరం నేతలకు ఎంతో స్పూర్తి దాయకయమని పేర్కొన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి శనివారం పూలమాల వేసిన ఆయన ఘ నంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాబూజీ పాత్ర ఎంతో కీలకమన్నారు.వారి ఆశ యాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని వివరించారు.పేదవారి ప్రగతి కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని, మా కృతనిశ్చయ ప్రయత్నమే ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నానన్నారు.మా పార్టీ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసి ప్రజలకు ఏమి కావాలో తెలుసుకున్నారని, జనాభాలో ఎవరెంతో వారికంతా అ నే నినాదాన్ని గట్టిగా వినిపిస్తున్నా రని తెలిపారు. రాహుల్ గాంధీ ఇ చ్చిన మాట మేరకు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం బీసీలకు 42శాతం శా తం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నం బర్ 9 విడుదల చేశామన్నారు.ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయ పూర్వక ధన్యవాదాలని వ్యాఖ్యానించారు. బీసీ బిడ్డలకు ఈ సందర్భంగా నా శుభాకాంక్షలని అన్నారు.దళితున్ని సిఎం చేస్తానని కేసీఆర్ మోసం చేశాడని ఆరోపించారు. మేము మాత్రం బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు ఇస్తామని చెప్పి ఇచ్చామని గుర్తు చేశారు. రిజర్వేషన్లు కల్పించి బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు.ఈ శుభ సమయంలో కొందరు కో ర్టుకు వెళ్తున్నట్లు మా దృష్టికి వచ్చిం దని, దయచేసి బీసీలకు జరుగుతున్న మంచిని అడుకోవదని కోరారు.కోర్టులో కేసులు వేయొద్దని విజ్ఞప్తి చేస్తున్న ఇది కాంగ్రెస్ పార్టీకి కాదు, తెలంగాణ ప్రజలకు మేలు చేసే నిర్ణయమని స్పష్టం చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మేడి మధుసూదన్ రావ్,బొద్దుల కృష్ణ పద్మశాలి సంఘం నాయకలు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్

**మెదక్ ప్రతినిది, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. శనివారం హవేలి ఘనపురం మండల పరిధిలో నూతనంగా రూ 43 కోట్లతో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్ (ఏటిసి) ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాల కోసమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. యువతకు నైపుణ్యంతో పాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఉపాధి అవకాశాలు కల్పనకు ఆధునిక సాంకేతికత కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు పరిశ్రమలతో పాటు ప్రయివేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఏటిసి కేంద్రానికి 43 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రయోజకులై తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నాగరాజు టీజీఐఐసి జోన్ మేనేజర్ శ్రీవాణి ఏటీసీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు అండగా ప్రభుత్వం

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్



**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 27(సిరి న్యూస్) :** వరద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. ఇటీవల మెదక్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల వరదల్లో కొట్టుకుపోయిన హవేలి ఘనపూర్ మండలానికి చెందిన ఇద్దరు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ 5 లక్షల చొప్పున మొత్తం రూ 10లక్షల చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పంటలు నష్టంతో పాటు ఇతర ఆస్తి నష్టాలపై అధికారులు అంచనా వేశారన్నారు. భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కరుణాకటాక్షాలతో సుభిక్షంగా ఉండాలి



- నర్సాపూర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- గత ఏడు సంవత్సరాలుగా విగ్రహ దాత యూత్ అధ్యక్షుడు మంగలపర్తి సందీప్ కుమార్
- లలిత త్రిపుర సుందరిదేవి గా దర్శనమిచ్చిన మాత

**కౌడిపల్లి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్):** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాత ను దర్శించుకున్నారు మండపం వద్ద దుర్గాదేవి లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు మండప నిర్వహకులు ఎమ్మెల్యే సునీత రెడ్డిని ఘన స్వాగతం పలికారు.. యూత్ అధ్యక్షులు మంగళపర్తి సందీప్ కుమార్ సునీత రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సునీత రెడ్డి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ దుర్గామాత కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ చిలుముల దుర్గా రెడ్డి మాజీ సర్పంచ్ బాన్సువాడ మహిపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షులు మంగళపర్తి సందీప్ కుమార్, నాయకులు పోల నవీన్ కుమార్, కిషోర్ గౌడ్, కుత్బుద్దిన్, రవి సాగర్, రామాంజనేయులు, రామ్ రెడ్డి, దుర్గామాత మండప నిర్వాహకులు, స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమాతను దర్శించుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**చేగుంట సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** చేగుంట మండల పరిదిలోని వడియారం గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గ మాత విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గుణ దుబ్బాక MLA కొత్త ప్రభాకర్ రెడ్డి , ఎస్ సి, ఎస్ టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య, పాల్గొన్నారు. అనంతరం దుర్గామాత వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ, ప్రసాదం స్వీకరించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్, డాక్టర్ రమేష్, జిల్లా నాయకులు రాజిరెడ్డి, తానీషా, అశోక్, శివ, సోమ సత్యనారాయణ, డిష్ రాజు, అలీ, తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి మండలానికి ఏడుగురు జీపీవోల నియామకం

**కౌడిపల్లి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** కౌడిపల్లి మండలానికి నూతనంగా ఏడు మంది జిపిఓలను నియామకమైనట్లు తాసిల్దారు కృష్ణ తెలిపారు శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..మండలంలో 24 రెవెన్యూ గ్రామాలకు 12 క్లస్టర్లు కాగా 12 మంది జీపీఓ లు కాగా ప్రస్తుతం ఏడు మంది జీపీవోలు విధుల్లో చేరినట్లు తెలిపారు. రైలాపూర్ ,వెంకట్రావు పేట క్లస్టర్ కు ఏసోబు, తునికి ఎల్లయ్య, తిమ్మాపూర్ , నాగసన్ పల్లి భూపాల్, కంచనపల్లి, ధర్మసాగర్ వేణుగోపాల్, కౌడిపల్లి సిద్దయ్య ,వెల్మకన్న , కొట్టాల ,లింగం పల్లి జైపాల్, మహమ్మద్ నగర్, కన్నారం క్లస్టర్ స్వప్న లు వీధుల్లో చేరినట్లు తెలిపారు. ముట్రాజ్ పల్లి, కూకుట్లపల్లి, బుజరంపేట్ సలాబత్ పూర్ , ,సదాశివపల్లి క్లస్టర్ రకు ఖాళీ ఉన్నాయని అన్నారు అలాగే రెవెన్యూ సదస్సులు స్వీకరించిన దరఖాస్తులలో 745 సాదా బై నామాల నోటీసులను గ్రామాల వారిగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జహీర్,తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

- విశేష స్పందన
- హర్షం వ్యక్తం చేసిన ఉత్సవ సమితీ సభ్యులు



**నార్సింగి, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్):** శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తొలి సారి ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం 6 వ రోజున దుర్గా మాత శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవీ (కాత్యాయనీ) రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్, బాలానగర్, మల్లారెడ్డి హాస్పిటల్, హైదరాబాద్ సౌజన్యం తో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో జనరల్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం తో పాటు అవసరమున్న వారికి హాస్పిటల్ తరపున బస్సును ఏర్పాటు చేసి హైదరాబాద్ లోని ఆసుపత్రికి తీసుకుని వెళ్లి చికిత్స అందించి తిరిగి గ్రామానికి చేరుస్తామని డాక్టర్ శుభం, డాక్టర్ లిఖిత తెలిపారు. తొలి సారి దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, ఇంతలా స్పందన రావడం హర్షణీయమని శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఆదివారం ఉత్సవ సమితీ తరపున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రజలకు ఉపయోగపడేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం పై ఉత్సవ సమితీ సభ్యులు సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్నారు.

# జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్ల కేటాయింపు



**చేగుంట సెప్టెంబర్ (సిరి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలం లోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. సర్పంచ్, వార్డ్ మెంబెర్ ల స్థానాల రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి వివరాలు సమర్పించినట్లు ఎంపీడీఓ చిన్న రెడ్డి తెలిపారు. శనివారం మండల సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ అధికారులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలం లోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగిందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం. ఈ రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ లలితా త్రిపురసుందరి దేవిగా దర్శనం



**మెదక్ సెప్టెంబర్ 27 (సిరిన్యూస్):** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ లలితా త్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చారు.మెదక్ పట్టణం లోని సాయినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మహిళలు కుంకుమార్చనలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ అవతారం శక్తి,సౌందర్యం, కరుణ,జ్ఞానం అనే నాలుగు శక్తుల సమన్వయం ఈ అవతారంలో పట్టు వస్త్రాలు, రత్నాభరణాలు ధరించి, శోభాయమానంగా భక్తులకు దర్శనమిస్తారు.తల్లి ముఖ చంద్రుడిపై సింహాసనం నుంచి వెలువడే కాంతి భక్తుల హృదయాలను కట్టిపడేస్తుంది. త్రిపురసుందరి అవతారం "సౌందర్య లహరి"లో వర్ణించిన మహిమలను సజీవ రూపంలో ప్రతిబింబిస్తుంది.పుష్పాలతో చేసిన అలంకారంలో ముఖ్యంగా పసుపు,కుంకుమ, గులాబీ,మల్లె పువ్వులు దేవి చుట్టూ శక్తి వలయంలా అలంకరిస్తారు.ఈ రోజున తల్లి త్రిపురసుందరి దర్శనం కలిగినవారికి సౌభాగ్యం, ఐశ్వర్యం,విద్యా జ్ఞానం ప్రసాదమవుతుందని విశ్వాసం. వివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు ఈ రోజున తల్లి వద్ద ప్రార్థనలు చేస్తే త్వరితంగా వివాహమవుతుందని పురాణకథనాలు చెబుతాయి. విద్యాభివృద్ధి కోరే విద్యార్థులు కూడా ప్రత్యేక పూజలు చేసి, తల్లి ఆశీర్వాదం పొందుతారు.ఈరోజు సాయినగర్ కాలనిలో నెలకొల్పిన అమ్మవారికి వేదపండితులు వైద్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిగాయి.పూజానంతరం అమ్మవారికి కుంకుమార్చన, లలితాసహస్ర నామం మరియు మణిద్విపావర్ణన పూజలు జరిగాయి. అనంతరం కృష్ణవేణిప్రభుగౌడ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాలనీ వాసులు వెంకన్న, తిరుపతి రెడి రమేష్, సందీప్, నమస్తే తెలంగాణ నవీన్,మధు, మణికంఠ, మాణికాంత్, లోకేష్, శివ కుమార్, శ్రీచ ర ణ్, వర్ధన్,భాగ్య,లావణ్య,వినోద, సుజాత, లక్ష్మి, మహేశ్వరి, అన్నపూర్ణ మరియు కాలనీలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, సర్పంచ్ ల రిజర్వేషన్లపై ఆశావాహుల ఉత్కంఠ

**మనోహరాబాద్, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** త్వరలో జరిగే ఎంపీటీసీల, జెడ్ పి టి సి, సర్పంచుల, వార్డు మెంబర్ ల ఎన్నికల్లో పోటీ చేయడానికి పలువురు నాయకులు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం అధికారులు రిజర్వేషన్ల కోసం డ్రా తీసినట్లు తెలిసింది. అనధికారికంగా వెలువడ్డ రిజర్వేషన్లపై ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమైన ఆశావాహుల్లో ఉత్కంఠ మొదలైంది. ఏ పదవికి పోటీ చేస్తే బాగుంటుందనే తర్జన భజన చేసుకుంటున్నారు. మనోహరాబాద్ మండలంలో రిజర్వేషన్లు ఇలా వచ్చే అవకాశం ఉందని అనుకుంటున్నారు. జడ్పిటిసి జనరల్ మహిళ, ఎంపీపీ జనరల్ కు రిజర్వేషన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎంపీటీసీలలో లింగారెడ్డిపేట ఎస్సీ జనరల్, రంగయ్యపల్లి బీసీ జనరల్, మనోహరాబాద్ బీసీ మహిళ, కూచారం బీసీ జనరల్, పరికి బండ జనరల్ మహిళ, కాళ్లకల్ 1-జనరల్, కాళ్లకల్ 2-జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే సర్పంచ్ల స్థానాలకు రిజర్వేషన్లు ఇలా వచ్చే అవకాశాలు ఉన్నాయి. మనోహరాబాద్ బీసీ మహిళ, కాళ్లకల్ బీసీ మహిళ, చెట్ల గౌరారం జనరల్ మహిళ, దండుపల్లి ఎస్సీ జనరల్, గౌతౌజి గూడెం జనరల్, జీడిపల్లి బీసీ జనరల్, కోనాయిపల్లి పిటి బీసీ జనరల్, కొండాపూర్ జనరల్, కూచారం ఎస్సీ మహిళా, లింగారెడ్డిపేట జనరల్, ముప్పిరెడ్డిపల్లి ఎస్సీ జనరల్, పాలాట బీసీ జనరల్, పరికిబండ జనరల్, పోతారం బీసీ మహిళ, రామయపల్లి బీసీ జనరల్, రంగాయిపల్లి జనరల్ మహిళ, వెంకటాపూర్ -అగ్రహారం జనరల్ స్థానాలకు ఇలా రిజర్వేషన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆశావాహులు తెలిపారు.

# మహిపాల్ రెడ్డిని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్



**మనోహరాబాద్, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్):** మండల కేంద్రమైన మనోహరాబాద్ కు చెందిన తాజా మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మి గత మూడు రోజుల క్రితం మృతి చెందారు. శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, శివంపేట తాజా మాజీ ఎంపీపీ హరికృష్ణ, స్థానిక నాయకులు శేఖర్ గౌడ్, మంచ శ్రీరామ్, బిక్షపతి, మహేందర్ గౌడ్, నరేందర్ గౌడ్ లతోపాటు పలువురు నాయకులు మహిపాల్ రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



బతుకమ్మ సంబరాల్లో భాగంగా శనివారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాయం లో ఎంపీడీవో మధులత ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరిగాయి వివిధ గ్రామాల మహిళా పంచాయతీ కార్యదర్శులు రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పట్టేలా అందంగా అలంకరించుకొని బతుకమ్మ ఆట పాటలతో బతుకమ్మ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహిళా సిబ్బంది పాల్గొన్నారు.. **నర్సాపూర్ (సిరి న్యూస్):**

# పెన్షన్ దారులకు 4 వేలు పెంచి ఇవ్వాలి



- మాసాయిపేటలో పింఛన్‌దారుల సమావేశం
- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయి పేట యాదగిరి

**మాసాయిపేట, సెప్టెంబర్ 27 (సిరి న్యూస్)** వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఒంటరి మహిళలు మరియు చేయూత పెంచను దారుల పెంచన్లను తక్షణమే పెంచాలని ముఖ్య అతిథి, మెదక్ జిల్లా ఇంచార్జ్ బొజ్జ సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మాసాయిపేట యాదగిరి మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన మాసాయిపేటలో పెంచన్ దారుల సమావేశం జరిగింది. రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం పెంచన్లను తక్షణమే పెంచాలని, కొత్త పెన్షన్లను ఇవ్వాలన్నారు. వృద్ధులు వితంతువుల ఒంటరి మహిళలు మరియు చేయూత పించను దారులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలకు వికలాంగులకు 4000 నుండి 6000 రూపాయలకు పెంచను పెంచుతామని అధికారంలోకి వచ్చిన నెలలోనే అమలు చేస్తామని హామి ఇచ్చి 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన మాట నిల బెట్టుకోకుండా మోసం చేస్తున్నారన్నారు. పెంచన్లను సాదించు కోవడం కోసం అక్టోబర్ 6 నుండి నవంబర్ 6 వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావడంకోసం పెంచన్ దారులందరు ధర్నాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు బాష్పల్లి పాండు, మహిళ అధ్యక్షురాలు స్వరూప, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్ మాదిగ, మండల అధ్యక్షులు మొగిలిగుండ్ల ప్రభాకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి ముక్క వినోద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికోవడం జరిగింది. వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులుగా సండూరి రాములు, ఉపాధ్యక్షులుగా కొప్పులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా అచ్చంపేట శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మహిళా కమిటీ అధ్యక్షురాలుగా పుష్ప, రాణి, నర్సమ్మ, రామవ్వ, జయమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిమార్గంతోనే మనసు ప్రశాంతత

- రంగంపేట పీఠాధిపతి యతివర శ్రీ మాధవనంద స్వామి
- లలిత త్రిపుర సుందరీ దేవిగా మాత దర్శనం





**కౌడిపల్లి సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** వెంకటాపూర్ బి గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద గల దుర్గ భవాని మాత లలిత త్రిపుర సుందరీ దేవి గా భక్తులకు దర్శన మిచ్చింది శనివారం రంగంపేట పీఠాధిపతి యతివర శ్రీ మాధవానంద స్వామి విచ్చేసి మండపంలో దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చి భక్తులకు ఆశీర్వాదం ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవ నంద స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు భక్తి మార్గంతోనే మనసు ప్రశాంతత ఉంటుందని ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు గోపాల్ చారి, గ్రామస్తులు వనజ శ్యాంసుందర్రావు నాయకోటి లింగం, మధుసూదన్ రెడ్డి, యాదగౌడ్, లింగం, ప్రభాకర్ గౌడ్ ,లక్ష్మణ్, కిషన్ ,శ్రీకాంత్ మధు, సురేష్ ,ప్రవీణ్ ,పాండు, వంశి వర్ధన్, నిఖిల్, గణేష్ ,శివ, సుచిత్, భక్తులు మహిళలు గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- భగవత్ కార్యాంలో భాగ స్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ



**కౌడిపల్లి సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్పేట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు తిరుప తిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ధమారంచ గ్రామానికి చెందిన గలి బోయిన చిన్న లింగం దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వ చనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు



# సబ్సిడీ వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

- మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్

**కౌడిపల్లి సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని గ్రామాల ఆయా కులాలకు చెందిన అర్హత ఉన్న రైతులు సబ్సిడిపై వ్యవసాయ పరికరములు పొందేందుకు ఏఓ కార్యాలయంలో దరఖాస్తులు అందజే యాలని ఏఓ స్వప్న ఒక ప్రకటనలో తెలి పారు. అందుబాటులో ఉన్న పరికరములు బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటావేటర్లు మరియు సీడ్‌కమ్‌ఫెర్టిలైజర్ డ్రిల్స్ అందుబాటులో ఉన్నాయని ఆసక్తి అర్హత కలిగిన రైతులు సెప్టెంబర్ 29వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అవస రమైన పత్రాలలో ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్‌బుక్, బ్యాంక్ ఖాతా వివరాలు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటో లు దరఖాస్తులను కౌడిపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలి అన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పాంపల్లిలో అట్ల బతుకమ్మ వేడుకలు



**కౌడిపల్లి సెప్టెంబర్ 27 (సిరి న్యూస్) :** బతుకమ్మ పండగ లో భాగంగా శనివారం మండల పరిధిలోని పాంపల్లి గ్రామంలో అట్ల బతుకమ్మ వేడుకలు గ్రామ మహిళలు అత్యంత ఘనంగా వేడుకగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన బతుకమ్మ ఘాటు వద్ద బతుకమ్మలు ఉంచి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు యువతులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు ఆడారు అనంతరం గ్రామ సోమనుకుంట చెరువులో నిమజ్జనం చేశారు. సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు.